క్లుప్తంగా

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

ఏన్కూరు: పలువురిపై తప్పుడు కేసులు బనాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏన్కూరు ఎస్సై సాయికుమార్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జన్నారంలో దాడి, హిమామ్‌నగర్‌లో ప్రమాదం తదితర ఘటనల్లో తప్పుడు కేసులు నమోదు చేసినందున విచారణ జరపాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ సిర్రా రుక్మిణితో పాటు నామ వెంకయ్య, బానోత్ బాలాజీ, అమరనేని వీరభద్రం, హరికృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎర్రుపాలెం: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారావు, శ్రీనివాసరావు, వెంకటనర్సయ్య, లక్ష్మణరావు, రంగారావు, బాబురావు, రాజేష్, చెన్నయ్య, బోస్, పూర్ణ, ఏడుకొండలు పాల్గొన్నారు.

గురుకులాన్ని సందర్శించిన బీజేపీ నాయకులు

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలను బుధవారం బీజేపీ నాయకులు సందర్శించారు. ప్రభుత్వం నుంచి బాలికలకు అందుతున్న భోజన సదుపాయాల వివరాలను ప్రిన్సిపాల్ ఎం.పద్మావతిని బీజేపీ మండలాధ్యక్షుడు ముక్కపాటి శ్రీనివాసరావు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, చంద్రమౌళి, మోహన్‌రావు, బొల్లయ్య పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

తల్లాడ: తల్లాడ – అన్నారుగూడెం రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్లు మంజూరు చేసినందుకు బుధవారం సీఎం కేసీఆర్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ జోన్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకంతో పాటు పుష్పాభిషేకం చేశారు. ఈ రోడ్డు కారణంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఎమ్మెల్యే సండ్రకు విషయాన్ని తెలపడంతో ఆయన నిధులు మంజూరు చేయించారు. కార్యక్రమంలో రంగారెడ్డి, అనంతరెడ్డి, అప్పిరెడ్డి, నర్సిరెడ్డి, జమలారెడ్డి, వెంకటేశ్వర్లు, మోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బుచ్చాలు, నాగులు, రాజశేఖర్‌రెడ్డి, నాగయ్య, కన్నయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మిట్టపల్లిలో సిల్వర్ జూబ్లీ వేడుకలు

తల్లాడ: సేవ చేసినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందనీ సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మండలంలోని మిట్టపల్లి ఆర్‌సీఎం చర్చి సిల్వర్ జూబ్లీ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ తొర్లపాటి జోజిను పూల మాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. 25 ఏళ్లుగా దేవుని సన్నిధిలో ఫాదర్ జోజి పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ ప్రమీల పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత

బోనకల్: మండలంలోని కలకోట సహకార సంఘం పరిధిలో సభ్యుడైన తోటపల్లి జక్రయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. సొసైటీలో సభ్యత్వం ఉండడంతో ఇన్సూరెన్స్ కింద రూ.50 వేల నగదును మృతుని భార్య తోటపల్లి సుందరమ్మకు సొసైటీ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరావు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి రైతుకు బీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ వనం మల్లిఖార్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

సత్తుపల్లిరూరల్: ఎండాకాలం దృష్ట్యా ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మండలంలోని కిష్టారంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ చలివేంద్రాన్ని సర్పంచ్ చెట్టుమాల రేణుక బుధవారం ప్రారంభించగా, ఉపసర్పంచ్ కొలపనేని ధనంజయరావు, పంచాయతీ కార్యదర్శి రవితో పాటు పానెం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నితో అప్రమత్తం..

- వేసవిలో ప్రమాదాలకు ఆస్కారం
- ప్రమాదం జరగకముందే జాగ్రత్త పడితే మేలు..
- మాక్‌డ్రిల్‌తో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది (ఫైల్)

సత్తుపల్లిటౌన్: ఈ ఏడాది ఆరంభంలోనే ఎండలు మండుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పెరుగుతున్న వేసవితాపం అగ్నిప్రమాదాలకు ఆద్యం పోస్తుంది. ఈ పరిస్థితుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు రెట్టింపు అవుతున్నాయి. ఇందుకోసం అగ్నిమాపక శాఖ అగ్నిప్రమాలు నివారించటానికి ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తుంది.

ప్రమాదాల కాలం..

వేసవిలో తరచూ ఏదో ఒకచోట అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. భానుడి భగభగకు ఇళ్లు, గడ్డివాములు, అడవులు, దుకాణ సముదాయాలు, మిల్లులు, వాహనాలు కాలిపోతుంటాయి. ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయి. ఆస్తి, ప్రాణనష్టం జరుగుతుంది. ఈ ప్రమాదాల కారణంగా సర్వం కోల్పోయి కుటుంబాలు వీధిన పడిన సందర్భాలున్నాయి. కావున అగ్నిప్రమాదాలను నివారించేందుకు అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్‌తో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాథమిక దశలోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు.

అందుబాటులో బుల్లెట్ ఫైర్ వాహనాలు..

చిన్న, చిన్న గల్లీల్లోకి ఫైరింజన్ వెళ్లలేని పరిస్థితి ఉంటే అక్కడ అగ్ని ప్రమాదాన్ని అదుపు చేసేందుకు బుల్లెట్ ఫైర్ వాహనాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఇందులో రెండు సిలిండర్లలో 20 లీటర్ల నీరు ఉంటుంది. తుంపర్లుగా నీరు పిచికారీ చేయటం వల్ల వందమీటర్ల వెడల్పు వ్యాపించిన మంటలను సైతం సులువుగా ఆర్పవచ్చు.

ఇళ్లల్లో పాటించాల్సిన జాగ్రత్తలు..

- ఇంటికి అన్ని వైపుల గాలి, వెలుతూరు వచ్చేలా ఉండాలి.
- దూరపు ప్రయాణాలకు వెళ్లేటప్పుడు అన్ని విద్యుత్‌లైట్లు, మెయిన్ వద్ద విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేయాలి.
- వంటగదిలో డీజిల్, పెట్రోల్, అదనపు గ్యాస్ సిలిండర్ వంటివి ఉంచకూడదు.
- దేవుని మందిరం వద్ద వెలిగించిన దీపాలను అలాగే వదిలేసి బయటకు వెళ్లకూడదు.
- ఐఎస్ఐ మార్కు ఉన్న ఎలక్ట్రికల్ వస్తువులను మాత్రమే వినియోగించాలి.
- వంటపని పూర్తికాగానే గ్యాస్‌బండ రెగ్యులేటర్‌ను ఆఫ్ చేయాలి.
- చిన్నపిల్లలకు అగ్నిపెట్టెలు, లైటర్లు, టపాసులు వంటివి ఇవ్వకూడదు.
- దుస్తులకు నిప్పు అంటుకుంటే పరిగెత్తకుండా నేలపై దొర్లటం లేదా దుప్పటి చుట్టుకోవాలి.
- ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగితే ఆర్పటానికి ఎల్లప్పుడు నీళ్లను నిల్వ ఉంచుకోవాలి.

అగ్ని ప్రమాదానికి గురైతే..

ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి మంటల్లో చిక్కితే కంగారుపడకుండా దగ్గరలో ఉన్న అత్యవసర ద్వారాలను గుర్తించాలి. మంటలను ఆర్పే ఉపకరణాలు కన్పిస్తే వాటి సాయంతో బయటపడేందుకు ప్రయత్నించాలి. పొగ ముసురుకుంటే ముఖానికి తడివస్త్రం అడ్డుపెట్టుకొని బయటకు రావాలి. ఆయిల్ వంటి ఉత్పత్తులు ఉన్నవైపు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లొద్దు.

అప్రమత్తత అవసరం..



వేసవిలో అగ్ని ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలి. ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగితే 101కు సమాచారం అందించాలి. ఫైర్ సర్వీస్ యాక్ట్ ప్రకారం పాఠశాలలు, ఆస్పత్రులు, పరిశ్రమలు, వివిధ సంస్థల్లో తప్పని సరిగా అగ్నిమాపక పరికరాలు ఏర్పాటు చేయాలి.

– ఐ.చంద్రశేఖర్‌రెడ్డి, ఫైర్ ఆఫీసర్, సత్తుపల్లి

అగ్ని ప్రమాదాలపై అవగాహన

కారేపల్లి: అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా.. ప్రమాదాలపై అగ్నిమాపక శాఖ కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ వద్ద మంటలు వచ్చినప్పుడు.. వాటిని ఏ విధంగా ఆర్పివేయాలని, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై వివరించారు. ఎక్కడైనా ప్రమాదాలు సంభవించినప్పుడు 101కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఐసీఎస్ఎఫ్ఓ ఎం.రామారావు, ఎల్ఎఫ్ ఎం.వెంకటేశ్వర్లు, డి.కన్నయ్య, బి.నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

ఉపాధ్యాయుల కృషి అభినందనీయం



విద్యార్థికి హాల్‌టికెట్ అందజేస్తున్న డీఈఓ శర్మ

వైరా: నవోదయ విద్యాలయతో పాటు ప్రభుత్వ గురుకులాల్లో సీట్లు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న వైరా మున్సిపాలిటీ పరిధిలోని గుట్టమీద బడి(కేంద్ర ప్రాథమిక పాఠశాల) ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని డీఈఓ సోమశేఖర శర్మ అన్నారు. పాఠశాలలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు బుధవారం హాల్‌టికెట్లు, దాత రేచర్ల వెంకటేష్ తరఫున పెన్నులు, ప్యాడ్లు అందజేయగా డీఈఓతో పాటు మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు బోధిస్తున్నారని కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, జెడ్పీటీసీ సంబూరి కనకదుర్గ, హెచ్‌ఎం నాగబత్తిని భాస్కరరావు, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వెలిశెట్టి నరసింహారావు, ఉపాధ్యాయులు శ్రీనివాసాచారి, పద్మజ, విజయకుమారి పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందజేత



మనోజ్‌కుమార్‌కు వీల్‌చైర్ అందిస్తున్న ఎస్సై వెంకన్న

చింతకాని: మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన మనోజ్‌కుమార్‌కు జిల్లా న్యాయసేవా సంస్థ ద్వారా అందజేసిన వీల్‌చైర్‌ని ఎస్సై పాదిల వెంకన్న బుధవారం పంపిణీ చేశారు. నడవలేని స్థితిలో ఉన్నటువంటి మనోజ్‌కుమార్ విషయాన్ని పొట్లపల్లి జీడయ్య, కోయిన్ని శంకర్ ఐఈఆర్పీ కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా వీల్ చైర్‌ని అందజేసేందుకు కృషి చేశారు. కార్యక్రమంలో ఏఎస్సై వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఆధ్వర్యంలో వితరణ ..

తల్లాడ: ఎల్ఐసీ సత్తుపల్లి శాఖ ఆధ్వర్యంలో బుధవారం 2021–22 సంవత్సరంలో బీమ గ్రామ్ నిధులతో బల్లలు అందించి బోర్లు వేయించారు. రూ.2.70 లక్షలతో కూర్నవల్లి పాఠశాలకు 15 బల్లలు, ఆర్‌సీఎం చర్చి వద్ద బోరు, వెంకటాచలపతి దేవాలయం వద్ద బోరు వేయించారు. కార్యక్రమంలో ఎల్ఐసీ సత్తుపల్లి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎంఎస్ఎస్ వి.రమణ, గ్రామ సర్పంచ్ ఐలూరి లక్ష్మీ, సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, పోతురాజు వెంకటయ్య, ఏలూరి సుబ్బారెడ్డి, ఐలూరి శివారెడ్డి, శీలం సత్యనారాయణరెడ్డి, మదార్ సాహెబ్, కోటయ్య, దర్గయ్య పాల్గొన్నారు.

21న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

ముదిగొండ: మండలంలోని వనంవారి కిష్టాపురంలో ఈనెల 21న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ చైర్మన్ కమల్‌రాజు తెలిపారు. ముదిగొండలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన ముఖ్య కార్యకర్తలతో సమావేశమై సమ్మేళనం ఏర్పాట్లపై చర్చించారు. ఈసమావేశంలో ఎంపీపీ సామి నేని హరిప్రసాద్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, నాయకులు ప్రసాద్, సీతారామయ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

సత్యనారాయణ మృతికి..

ముదిగొండ: మండలంలోని చిరుమర్రికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండెపూడి ఆనందరావు కుమారుడు సత్యనారాయణ(40) మృతి చెందాడు. దీంతో బుధవారం కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శులు పసుపులేటి దేవేంద్రం, పందిరి అంజయ్య, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వల్లూరి భద్రారెడ్డి, పుల్లారెడ్డి, అజ్గర్, తాటికొండ రమేష్‌లు సత్యనారాయణ మృతదేహంపై పూలదండ వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.



ముదిగొండ: చిరుమర్రిలో సత్యనారాయణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బూర లక్ష్మి మృతికి టీడీపీ నాయకుల..

చింతకాని: మండలంలోని సీతంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ సతీమణి బూర లక్ష్మి అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా టీడీపీ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం, మండల కన్వీనర్ నున్నా తాజుద్దీన్, ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, నాయకులు త్రివేణి, బాబు, తదితరులు ఉన్నారు.

టీడీపీ నాయకుడు అంజయ్య మృతికి..

ఎర్రుపాలెం: మండల కేంద్రానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బుర్రా అంజయ్య(56) మంగళవారం గుండెపోటుతో మృతి చెందగా బుధవారం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. సంతాపం తెలిపిన వారిలో స్థానిక సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీటీసీలు షేక్ మస్తానవలీ, దోమందుల సామేలు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం, ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గంగారం పీహెచ్‌సీ వైద్యుడు అవినాష్ పేర్కొన్నారు. సత్తుపల్లి మండలం కిష్టారం కంటివెలుగు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. కంటి వెలుగు పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జానీపాషా, సూపర్‌వైజర్ నర్సింహారావు, ఏఎన్‌ఎంలు పార్వతి, హైమావతి సుమతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్తోమెట్రిస్ట్ సేవలు అమోఘం



అప్తోమెట్రిస్ట్ శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న వైద్యాధికారి ఇందుప్రియ, తదితరులు

వేంసూరు: కంటి వెలుగు కార్యక్రమంలో అప్తోమెట్రిస్ట్ అందిస్తున్న సేవలు అమోఘమని మండల వైద్యాధికారి ఇందుప్రియ అన్నారు. బుధవారం కంటి వెలుగు కార్యక్రమంలో సేవలందిస్తున్న అప్తోమెట్రిస్ట్ సూతకాని శ్రీకాంత్‌ను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ పారా శ్రీవిద్య, డీఈఓ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి పథకానికి దివ్యాంగుల ఎంపిక



డ్రా పద్ధతిలో ఎంపిక చేస్తున్న మున్సిపల్ కమిషనర్ రమాదేవి

మధిర: మున్సిపాలిటీ పరిధిలో 2022–23 సంవత్సరానికి సంబంధించి స్వయం ఉపాధి పథకం కింద రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులను బుధవారం డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమాదేవి మాట్లాడారు. డ్రా పద్ధతిలో ఎంపిక కాబడిన దివ్యాంగుల అభ్యర్థుల ధ్రువపత్రాలను జిల్లా కమిటీ వారికి పంపించడం జరుగుతుందని, జిల్లా కమిటీ వారు ముగ్గురిలో ఒకరిని ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీడీపీఓ వీరభద్రమ్మ, సూపర్‌వైజర్లు జ్యోతి, నాగ సత్యావతి, మెప్మా టీఎంసీ ఉపేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సర్వమతాల అభ్యున్నతే కేసీఆర్ ధ్యేయం



వేంసూరు: రంజాన్ కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

వేంసూరు: సర్వమతాల అభ్యున్నతే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. వేంసూరులో పేద ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం అందించిన రంజాన్ కానుకను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఎంపీపీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ ఫైజుద్దీన్, నాయుడు వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు గోపాలకృష్ణ, సుభాని పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ ..

తల్లాడ: తల్లాడకు చెందిన షేక్ అహ్మద్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు, కుమార్తె బుధవారం ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. రూ.1.50 లక్షల విలువైన 350 మందికి రంజాన్ తోఫా ప్యాకెట్లను షేక్ బీజాన్‌బీ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో షేక్ అక్బర్, బహదూర్, బహర్లీ, ఖదీర్, నస్రీన్, షేక్ ఈసూబ్, ముస్లిం మత పెద్దలు గాలిబ్, మదార్, అన్వర్, జానీ, బాబు పాల్గొన్నారు.



సత్తుపల్లిలో సరుకులు అందజేస్తున్న డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని కమల్‌మిత్ర కన్సల్టెన్సీ, కమల్ బజాజ్ షోరూం ఆధ్వర్యాన బుధవారం పట్టణంలోని నిరుపేద ముస్లింలకు రూ.1.50 లక్షల విలువైన రంజాన్ సరుకులను అందించారు. వీటిని డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ మట్టా రాగమయి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎండీ షాకీర్, మున్వర్, ఎండీ కమల్ పాషా, మాజీ కౌన్సిలర్ రెహానాబేగం, ఎండీ రహ్మత్ పాషా, అబీదాబేగంతో పాటు ఇమ్మినేని ప్రసాద్, దొడ్డా శ్రీనివాసరావు, అలవాల కరుణాకర్, సుబ్బారెడ్డి, చల్లారి వెంకటేశ్వరరావు, శ్రీను, భరత్, సందీప్‌గౌడ్, ముస్తఫా, బుడేన్, మహరూఫ్, ఆర్మాన్, సువానా, ఆఫ్రీన్, ప్రకాష్, సుభాని పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం

కొణిజర్ల: కొణిజర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ గోసు మధు అధ్యక్షతన బుధవారం ఏర్పాటుచేసిన సమావేశానికి 15 మంది ఎంపీటీసీల్లో ఎనిమిది మంది, 27 మంది సర్పంచ్‌ల్లో నలుగురే హాజరయ్యారు. ఇక పలు శాఖల అధికారులు కూడా హాజరుకాలేదు. ఒకరిద్దరు వచ్చినా నివేదికలను హడావిడిగా చదివి వెళ్లిపోయారు. కాగా, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్ పోస్టుల భర్తీ, మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఇక్కట్లు, ఎన్నెస్పీ కాల్వ కరకట్టల ఆక్రమణ తదితర సమస్యలను ఎంపీటీసీలు అనుమోలు కృష్ణార్జునరావు, గుండ్ల కోటేశ్వరరావు సర్పంచ్ స్వప్న ప్రస్తావించారు. పల్లిపాడు అంజనాపురం మార్గంలో బీటీ రోడ్డు నిర్మించిన ఏడాదికే గుంతలు పడ్డాయని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై మాట్లాడేందుకు ఆర్అండ్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాగా సభ్యులు అడ్డుకున్నారు. మండలంలోని యల్లన్ననగర్ గ్రామానికి కరెంట్ సరఫరా ఇచ్చిన అధికారులు మీటర్లు మంజూరు చేయకపోవడంతో ఎవరికి వారు మీటర్లు బిగించుకున్నారని, తద్వారా గుబ్బగుర్తి పంచాయతీపై బిల్లు భారం పడుతోందని సర్పంచ్ రోషన్ బేగ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఆర్.రమాదేవి, ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్అండ్‌బీ వర్క్ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సభ్యులు

ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ



ఆదర్శ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేసిన మధిర డిపో మేనేజర్ దేవదానం

మధిర: మధిర ఆర్టీసీ డిపో నందు బుధవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభను నిర్వహించారు. డిపో నందు వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలను డిపో మేనేజర్ దేవదానం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, ట్రాఫిక్, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

చింతకాని: ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని గ్రామసర్పంచ్ చాట్ల సురేష్ తెలిపారు. మండలంలోని నాగిలిగొండ గ్రామంలో ఉపాధి కూలీలకు బుధవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలకు పని ప్రదేశంలో షామియానాలను ఏర్పాటు చేయాలని, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చాట్ల భగవాన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్‌కుమార్, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు, యువకులు

కారేపల్లి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని సర్వే నంబర్ 38లో ఉన్న ప్రభుత్వ భూమిలో కొందరు మంగళవారం రాత్రి నిర్మాణాలు చేపట్టగా స్థానిక ఆటో డ్రైవర్లు అడ్డుకొన్నారు. దీంతో వాగ్వాదం జరిగింది. ఈమేరకు బుధవారం ఆటోడ్రైవర్లు, స్థానిక యువకులు ర్యాలీ నిర్వహించారు. అక్రమార్కులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతూ తహసీల్దార్ టి.శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు నాగవెల్లి ప్రభాకర్, ఖలీలుల్లాఖాన్, దుండి సైదులు, బొందల పెంటయ్య, షేక్ షఫీ, వెంకట్, కిషన్, అక్కుల శ్రీను, దుండి నాగేశ్వరరావు, తొగర శ్రీను, వెంకన్న, మేకల సతీష్, నాగయ్య, పేర్ని లక్ష్మణ్, బద్దె రాము తదితరులు పాల్గొన్నారు. దీంతో స్పందించిన తహసీల్దార్ ఆ స్థలంలో ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డు ఏర్పాటు చేయించారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సత్తుపల్లిరూరల్: అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని తంబూరులో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన భూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే ప్రభుత్వ భూములను ఆక్రమిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాజిరి శ్రీనివాస్, ముత్తిని శ్రీను, సాంబశివరావు, విష్ణు, వాసు, ఏసమ్మ, పుష్పావతి, కుమారి, నాగరాజు, కిషోర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

ముస్లింలకు ఇఫ్తార్ విందు..



వైరా: భోజనం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి



కల్లూరు జామే మసీదులో ఇఫ్తార్ విందు ఇస్తున్న డాక్టర్ మట్టా దయానంద్

వైరా/కల్లూరు: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమీపంలో గల యూపీఎస్ పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, కల్లూరులోని జామే మసీదులో ముస్లిం సోదరులకు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు షేక్.మీరా సాహెబ్, షేక్.కౌసర్, షేక్.వలీజాన్, బీఆర్ఎస్ నాయకులు నరసింహారావు, శ్రీనివాసరావు, ఫకీరుద్దీన్, ఎండీ కమల్‌పాష, మహేష్, రాము, సురేష్, షముల్లా, రామకృష్ణ, ముస్లిం మండల కమిటీ సదర్ సయ్యద్ అలీ, జామియా మసీదు సదర్ ఎస్కే ఇమామ్, ముస్లిం ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.